
# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం | 15 జూలై 2025 | పేజీలు 8

B/689/2025

DUNDIGAL MUNICIPALITY – MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District.

To,
The Tahsildar,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District,
HYDERABAD – 500 043.

Sir,

Lr No.93/DM/TPS/MMD/2025, dated 23-06-2025.

Sub: Dundigal Municipality – Town Planning Section – request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District – Regarding.

<><><>

With reference to the subject cited it is to inform you that this office has requesting you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.

As such, you are request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District or not so as to take a decision over the issuance of said Survey Numbers.

Yours faithfully,

COMMISSIONER
Dundigal Municipality

Copy Enclosure: Sketch map Drawing.

సర్వే కోసం దుండిగల్ కమిషనర్, తహశీల్దార్‌కి ఇచ్చిన లేఖ..

- దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్‌లో 166 ప్రభుత్వ భూముల్లో రోడ్డు నిర్మాణం..
- ప్రైవేటు వెంచర్ రోడ్డు కోసం..! అధికారుల బరితెగింపు అంతా ఇంతా కాదు..!
- ప్రజల సమస్యలు.! ప్రభుత్వ భూమి కబ్జాలు.! పట్టని అధికారులకు రోడ్డుపై ఎంత ప్రేమో..
- ప్రభుత్వ భూమిలో అక్రమ రోడ్డు నిర్మాణానికి కీలకంగా మారిన రెవెన్యూ-మున్సిపల్..
- అధికారుల తప్పుడు సహకారానికి తోడు.. ప్రభుత్వ పెద్దల సిఫార్సుల ఫోన్ కాల్స్..?
- గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న ఘటనలే.. ఈ ప్రభుత్వం లోనూ పునరావృతం..
- తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పు ఇదేనా..? అధికారుల్లో పారదర్శకత ఏది..?

# బడా వెంచర్లకోసం బరితెగింపు..!

- సీఎం సన్నిహితుడి కోసం..? నిబంధనలకు నీళ్ళు..?
- ప్రభుత్వ భూమిలో అక్రమ రోడ్డుకి.. కలెక్టర్ "ఎన్‌వోసి" కూడా అవసరం లేదా..?
- అధికార యంత్రాంగం ఒక్కటై.. రూ.కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమికి ఎసరు..?

పై అధికారులు, అధికారికంగా జారీచేసిన ఉత్తర్వులు లేవు..! హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్డుకు ప్రాథమిక దరఖాస్తుల ప్రక్రియ అంతకంటే లేదు..! అంతా అనధికారిక ఆదేశాలతో.. మున్సిపల్, మండల రెవెన్యూ స్థాయి అధికారులతో అక్రమ రోడ్డుకి పక్కా పథకం పన్నారని అధికారుల బుకాయింపుతో స్పష్టమవుతుంది.. మున్సిపల్ అధికారులు నిబంధనలకు నీళ్ళు వదిలారు..! రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని తెలిసి కూడా, సర్వే నిర్వహించి ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు.. ఈ వ్యవహారంలో కొందరికి, సీఎంతో సాన్నిహిత్యం ఉండేదని..! అదే ఇప్పుడు పాశుపతాస్త్రంలా వాడుకుంటున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి.. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు చేస్తున్నది పొరపాటు అని తెలిసినా..! పలుకుబడి ఉన్నోళ్ళకు తలొగ్గి, విమర్శలు, ఆరోపణలు వచ్చినా యంత్రాంగం ఎదుర్కొనక తప్పడం లేదని వినికిడి.. అధికారుల ఈ ఘనకార్యంతో భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని పునరావృతం అయ్యే అవకాశం లేకపోలేదని పలువురు ఆరోపిస్తున్నారు..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 14



ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కి కబ్జాను వివరిస్తున్న ఆకుల సతీష్..

-2లో

- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదు..
- అనుమతుల్లేని రోడ్డుకి..! "టిడిఆర్" ప్రకటించిన దుండిగల్ కమిషనర్..
- సెక్షన్ 176 పేర్కొంటూ 6 మంది రైతులకు నోటీసులు జారీ..!
- కమిషనర్ లేఖతో సర్వేకు సర్వేయర్‌ను ఆదేశించిన దుండిగల్ తహశీల్దార్..
- ప్రభుత్వ భూమి అని చూడకుండా సర్వే నిర్వహించి అక్రమార్కులకి అప్పగింత..
- వృక్షాలు నరికి పర్యావరణ ప్రకృతి విధ్వంసం.. జాడలేని అటవీశాఖ..
- అడిషనల్ కలెక్టర్ ఆదేశాలతో రోడ్డుపై కందకాలు తవ్విన తహశీల్దార్..
- సిఫార్సుల ఫోన్ కాల్స్‌తో..! పైఅధికారుల ఆదేశాలు కూడా బేఖాతర్..
- శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులకు బరితెగించి అధికారుల సహకారం..

## 3 కోట్ల రూపాయల విలువైన గంజాయిని.. మంటల్లో కాల్చేసిన పోలీసులు !

హైదరాబాద్ పెన్ పవర్:: భద్రాది కొత్తగూడెం జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్లలో పలు కేసుల్లో పట్టుకున్న 664 కేజీల గంజాయిని సోమవారం దహనం చేశారు. కాంట్రా బ్యాండ్ డిస్పోజల్ అధికారి ఖమ్మం జిల్లా డిప్యూటి కమిషనర్ జనార్ధన్ రెడ్డి అదేశాల మేరకు ఎక్సైజ్ స్టేషన్ హౌజ్ అధికారులు వారి వద్ద వివిధ కేసుల్లో నిల్వ ఉన్న గంజాయిని తీసుక వచ్చి తల్లేడ మండలం గోపాల్‌పేటలో ఉన్న ప్రభుత్వ అమోదిత AWM కన్సటింగ్ లిమిటెడ్‌లో దహనం చేశారు. దహనం చేసిన 664 కేజీల గంజాయి విలువ రూ. 3.32 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.



2025 జనవరిలో కూడా ఇదే తరహాలో గంజాయిని కాల్చేశారు. ఖమ్మం, మధిర, నేలకొండపల్లి ఎక్సైజ్

-3లో

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్

హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంటని అన్నారు డిప్యూటీసీఎం భట్టి విక్రమార్క. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం పాలేరులో మంత్రి పొంగులేటితో కలిసి నాగార్జున సాగర్ రెండో జోన్ కి నీటిని విడుదల

-3లో



# బడా వెంచర్లకోసం బరితెగింపు..!



కమిషనర్- తహాశీల్దార్ సహకారంతో నిరాటంకంగా రోడ్డు నిర్మాణ పనులు..



మరోవైపు టిప్పర్‌లతో మట్టితో రోడ్డు వెడల్పు..



చెట్లను నరికి ప్రకృతి విధ్వంసం..



కలపను తరలిస్తున్న వాహనం..

## దుండిగల్ తహాశీల్దార్ పాత్ర తక్కువేమి కాదు..

మరోవైపు ప్రభుత్వ భూమిలో సీసీరోడ్లకు సహకరించడం దుండిగల్ గండిమైసమ్మ ఎమ్మార్వోకు కొత్తేమికాదు..! 2024లో బహుదూర్‌పల్లి సర్వే నెం. 227ప్రభుత్వ భూమిలో రూ. 60 లక్షల ప్రభుత్వ నిధులతో అక్రమ సీసీరోడ్డు నిర్మాణానికి, దుండిగల్ తహాశీల్దార్ కీలక పాత్రను పోషించారని సతీష్ ఆరోపించారు..తాజాగా బౌరంపేట్‌లోని ఈ అక్రమ రోడ్డును ప్రైవేట్ వ్యక్తుల కోసం వేస్తున్నప్పుడు, బాధ్యతగల ఏ తహాశీల్దార్ అయినా, జిల్లా కలెక్టర్‌కి ప్రతిపాదనలు పంపిస్తారు.. కానీ దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సర్వే కోసం లేఖను పంపించగానే ముందూ వెనుక చూడకుండా..! కనీసం కలెక్టర్ ఉత్తర్వులు తీసుకోవాలనే అవగాహనా లేకుండా వ్యవహరించడం బాధాకరం..! కమిషనర్‌నే కలెక్టర్‌గా భావించారో ఏమో కానీ సర్వే నిర్వహించి, స్కెచ్ మ్యాప్ సిద్ధం చేసి కమిషనర్ చేతిలో పెట్టాడు..

ప్రభుత్వ భూముల పరిరక్షణకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన "ఆపరేషన్ హైడ్రా"ను దుండిగల్ మున్సిపల్ అండ్ రెవెన్యూ అధికారులు అబాసుపాలు చేస్తున్నారు.. ప్రైవేటు వెంచర్ల కోసం ప్రభుత్వ భూములు ధారాదత్తం చేస్తూ..! విధులకు కళంకం తీస్తున్నారని సతీష్ విమర్శించారు.. అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు నిర్మాణ పనులకు, ప్రత్యక్ష పరోక్ష సహకారం అందిస్తున్న..! మున్సిపల్ కమిషనర్‌ను, మరియు ఎమ్మార్వోపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేసి, కూల్చివేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.. ఈ అక్రమ వ్యవహారాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్తామని సతీష్ తెలిపారు..ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి ,చందు, శ్రీనివాస్ గౌడ్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు నివసించే ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులకు కానీ..! నూతన రోడ్లు వేయమని ప్రజలు ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెట్టే మున్సిపల్, అధికారులు..! భూ కబ్జాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులను బుట్ట దాఖలు చేసే రెవెన్యూ అధికారులు..! బడా వెంచర్లకు అనుమతులు లభించడం కోసం, రోడ్డు నిర్మాణాలకు, ప్రభుత్వ భూములు ధారాదత్తం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.. ఎలాంటి అనుమతులు లేకుండా 40 ఫీట్ల రోడ్లు వేస్తున్న మున్సిపల్ కమిషనర్..! రోడ్డు నిర్మాణం కోసం సర్వే నిర్వహించి, సహకరిస్తున్న ఎమ్మార్వోపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజావాణిలో ఆకుల సతీష్ టీమ్ ఫిర్యాదు చేశారు.. ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేని రోడ్డు నిర్మాణాన్ని వెంటనే తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని, సంబంధిత ప్రైవేటు వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ కలెక్టర్‌కి ప్రజావాణిలో వివరించారు..

## దుండిగల్ కమిషనర్ కీలకపాత్ర..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన అనంతరం ఆకుల సతీష్ మీడియాతో మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో బౌరంపేట్ గ్రామం సిల్వర్‌ఓక్స్ స్కూల్ ముందు నుంచి "రుద్ర అండ్ జెఎన్ఎస్" ప్రైవేట్ వెంచర్ కోసం దాదాపు కిలోమీటర్ మేరకు "40 ఫీట్ల రోడ్ మాస్టర్ ప్లాన్‌లో" ఉందని దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సర్వే చేసి స్కెచ్ ప్లాన్ ఇవ్వాలని దుండిగల్ గండిమైసమ్మ తహాశీల్దార్‌కి అందజేసిన లేఖ కీలకంగా మారగా.. ఫైల్ నెం:93/DM/TPS/MMD/2025,dt:23-6-2025) తో..! దుండిగల్ ఎమ్మార్వో సర్వే నెం. 156, 166/3, 166/1, 146, 147 లో సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమి ఉందన్న అవగాహన లేకుండా..? స్కెచ్ ప్లాన్ ఇవ్వడం గమనార్హం..! దీంతో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఆగమేఘాల మీద ప్రభుత్వ భూముల్లో కూడా కనీసం కలెక్టర్ అనుమతులు(ఎన్‌వోసి) లేకుండా..! రోడ్డు నిర్మాణ పనులు నిబంధనలకు విరుద్ధంగా, యధేచ్ఛగా చేపట్టడం విశేషం.. లావణ్య పట్టాదారులకి (166/1, 166/3) భూమి కోల్పోతే "టిడిఆర్" చెల్లిస్తామని..దుండిగల్ కమీషనర్ ఏ విధంగా నోటీసులు జారీచేస్తారని ఆకుల సతీష్ అధికారులను ప్రశ్నించారు..


## హెచ్‌ఎండిఏ రోడ్డు పేరుతో మోసం..?


ప్రభుత్వ భూమిలో అక్రమ, రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నప్పటికీ స్థానిక దుండిగల్ గండిమైసమ్మ తహాశీల్దార్ చర్యలు తీసుకోకుండా సహకరించడంపై పలు అనుమానాలను రేకెత్తిస్తుంది.. దుండిగల్ ఎమ్మార్వో, దుండిగల్ కమిషనర్, ప్రైవేటు వెంచర్‌కి అనుమతులు లభించడానికి.. ఈ 40 ఫీట్ల రోడ్డు అవసరం కాబట్టి, మాస్టర్ ప్లాన్ రోడ్డని ప్రజలను మోస్తున్నారని..! ప్రజల నివాసాలు లేనిచోట, రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారంటేనే..! ప్రైవేటు వెంచర్ నిర్వాహకులతో ఇద్దరు అధికారుల లాలూచీ ఏమిటో స్పష్టమవుతుంది..?

## పశువుల కొట్టాన్నే కూల్చేసిన తహాశీల్దార్..!

గతం ఫిబ్రవరి నెలలో బౌరంపేట్ సర్వే నెంబర్ 166లో, రైతులు పశువుల కొట్టం వేసుకుంటేనే కూల్చివేసి, నోటీసులు ఇచ్చిన ప్రస్తుత ఎమ్మార్వో..! ఇదే సర్వే నెంబర్‌లో ప్రైవేట్ వ్యక్తుల కోసం అనుమతులు లేకుండా రోడ్డు వేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, ఆకుల సతీష్ ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు.. సోమవారం కలెక్టర్‌కి ఫిర్యాదు చేసినప్పటికీ..! రోడ్డు నిర్మాణ పనులు యధావిధిగా జరుగుతున్నా..! మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు సందేహాలకు తావిస్తుంది.. ప్రవేట్ వెంచర్ కోసం 40 ఫీట్ల రోడ్డు నిర్మాణం వెనుక సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితమైన నాయకుడి అండదండలు ఉండడమే, అధికారులు ఆగమేఘాల మీద పనిచేస్తున్నారని ఆకుల సతీష్ ఆరోపించారు..

భారీ టిప్పర్ లారీలతో రోడ్లకు మట్టి తోలకం..






మాస్టర్ ప్లాన్ రోడ్డు పేరుతో.. అధికారుల ప్లాన్ రోడ్డు..

## 3 కోట్ల రూపాయల విలువైన గంజాయిని.. మంటల్లో కాల్చేసిన పోలీసులు !

- మొదటి పేజి తరువాయి

పోలీస్ స్టేషన్?ల పరిధిలో 91 కేసుల్లో పట్టుబడిన 831 కేజీల గంజాయి, 11గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్?ను అధికారులు కాల్చేశారు. సోమవారం తల్లాడ మండలం గోపాల పేట సమీపంలోని ప్రభుత్వ అమోదిత పొందిన ఏ డబ్ల్యు ఎం కన్సల్టింగ్ లిమిటెడ్‌లో డిస్పోజల్ అధికారి ఖమ్మం డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు కోట్ల విలువ చేసే గంజాయి, డ్రగ్స్?ను కాల్చారు.

## కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం, కరెంట్

- మొదటి పేజి తరువాయి

చేశారు . అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన భట్టి .. బీఆర్ఎస్ వల్లే నీటి వాటాలో తెలంగాణకు అన్యాయం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణ, గోదావరి పైన రావాల్సిన వాటా గురించి దృష్టి సారించింది. శ్రీశైలం డ్యామ్ పైన ఉన్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కట్టడం వల్ల ఖమ్మం, నల్గొండ జిల్లా రైతులకు ఇబ్బందిగా ఉంటుందని గతంలో ప్రజెంటేషన్ ఇచ్చాం. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ కు ఒక టీఎంసీ నీళ్లు తీసుకోవడానికి అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం రాయలసీమ వద్ద ప్రాజెక్టు కట్టుకుంటుంటే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆపలేదు. బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారాలని ప్రజలు గమనించాలి. తెలంగాణాలో ఉన్న కోయిల్ సాగర్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కృష్ణా జలాలను వీలైనంత వరకు తెలంగాణాకు ఇవ్వాలని ప్రభుత్వం చూస్తుంది. యుద్ద ప్రాతిపదికన పాలేరు వద్ద ఎడమకాలువ పనులు పూర్తి చేశారు. రైతులు పండిచడానికి పంటకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇచ్చాము. రైతులకు ఇన్సూరెన్స్ కల్పించాం. రైతులపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం ముందుకు పోంతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఆహార ధాన్యాలను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది. 65 శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారని అన్నారు

## ఆసుపత్రిలో రోగిపై అత్యాచారయత్నం.. హైదారాబాద్ లో అమానుషం




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ విద్యానగర్ లోని ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రిలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ పట్ల వార్డ్ బాయ్ అసభ్యంగా ప్రవర్తించాడు. అత్యాచారయత్నం చేయడంతో భయాందోళనకు గురైన బాధితురాలు కేకలు వేసింది. పేషంట్ అరుపులతో ఆసుపత్రి సిబ్బంది, రోగి బంధువులు అప్రమత్తమయ్యారు. వార్డ్ బాయ్ ని పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి వార్డ్ బాయ్ ని అదుపులోకి తీసుకున్నట్లు నల్లకుంట పోలీసులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు గోదావరి నీళ్లను తేవడం : రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ నేతలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మూడు అడుగులు ఉన్న వ్యక్తి తనను అడ్డుకుంటానని అంటున్నారడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్కసారి అడ్డుకుని చూడు మా దామన్న చూసుకుంటాడని హెచ్చరించారు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు గోదావరి నీళ్లను తేవడం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తుంగతుర్తిలోని తిరుమల గిరిలో కొత్త రేషన్ కార్డులనుప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారందరికీ తెలుపు రంగు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. పేద ప్రజలు ప్రతి రోజూ తినేలా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

### రైతులు పండించే సన్నబియ్యానికి...

రైతుల పండించే సన్నబియ్యానికి ఐదు వందల రూపాయల బోనస్ క్వింటాల్ కు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. నేడు దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం ముందుందని అన్నారు. రైతులు ఆనందంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షింగా ఉంటుందని అన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, బోనస్ వంటి పథకాలను అందిస్తున్నామని తెలిపారు. 26 లక్షల మందికి రేషన్ కార్డుల పేర్లు మార్చుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ప్రస్తుతం 3.10 కోట్ల మంది తెలంగాణలో సన్నబియ్యం తింటున్నారంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమయిందన్నారు. తెలంగాణ యువతకు తమ ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని వేదిక నుంచిమాట ఇచ్చారు.

### రైతులకు అండగా...

రైతుభరోసా నిధులను తొమ్మిది రోజుల్లోనే అందరికీ ఇచ్చామని, బీఆర్ఎస్ నేతలు ఇంటింటికి వెళ్లి ఏడ్చినా ఉపయోగం లేదన్నారు. లక్షకోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని, కాంగ్రెస్ ప్రాజెక్టులు ఈరోజు వరకూ ఎలా ఉన్నాయో చర్చకు సిద్ధమా? అని రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ విసిరారు. మూడడుగుల ఆయన ఆరోజు ఎలా ఉన్నాడో.. ఈరోజు ఎలా ఉన్నాడో ఆలోచన చేయాలని అన్నారు. ఆరోజు బైకు మీద తిరిగిన ఆయన నేడు బెంజికార్లో తిరుగుతున్నాడంటే అందుకు కారణాలు ఏంటని ఆలోచించాలని అన్నారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మ శాంతిస్తుందని అన్నారు. పెట్రోల్ బంకులు, సోలార్ ప్రాజెక్టులు, ఆర్టీసీ బస్సులు మహిళలకు అప్పగించామని రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ నేతలు గోదావరి నీళ్లు ఎందుకు తేలేకపోయారని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చించడానికి తాను సిద్ధమని అన్నారు.

### పదేళ్లు కాంగ్రెస్ దే అధికారం...

ఎవరెన్ని అనుకున్నా పదేళ్లు కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలో ఉంటుందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బలహీన వర్గాలకు ఇస్తామని తెలిపారు. నాలుగు ఎమ్మెల్సీ పదవుల్లో మూడు నల్లగొండ జిల్లాకే ఇచ్చామన్న రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్ల బలహీన వర్గాల వారే నేతలుగా మారతారని అన్నారు. ఈజిల్లాలో ఏకలింగం ఒక్కడూ గెలిచి ఏదేదో మాట్లాడుతున్నాడని, దేశంలో కులగణన చేసేలా ప్రధాని నరేంద్ర మోదీపై వత్తిడి తేగలగామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కూడా అంతే స్థాయిలో చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రేవంత్ రెడ్డి తెలిపారు.

## పన్ను అధికారుల సోదాలు.. ఏకకాలంలో 200 ప్రాంతాల్లో, మీరూ ఆ తప్పు చేస్తున్నారా..?

**హైదరాబాద్ పెన్ పవర్:**పన్ను అధికారుల నుంచి గతంలో మాదిరిగా తప్పుడు క్లెయిమ్స్ పొందటం ఇకపై కుదరదు. చిన్న మొత్తాల కోసం పన్ను చెల్లింపుదారులు చేసే తప్పుడు ప్రయత్నాలను ఆదాయపు పన్ను శాఖ చాలా సీరియస్ గా తీసుకుంటోంది. ఈ క్రమంలో కొన్ని రకాల మోసాలను టార్గెట్ చేస్తూ అధికారులు సెర్చ్ ఆపరేషన్స్ చేస్తున్నారు.

ఈ క్రమంలోనే ఆదాయపు పన్ను శాఖ నేడు దేశవ్యాప్తంగా ఏకకాలంలో 200 మందికి పైగా వ్యక్తులు, సంస్థలపై సోదాలు చేపట్టింది. నకిలీ విరాళాలను ఉపయోగిస్తూ పన్ను ఎగవేతలకు పాల్పడుతున్న వ్యక్తులను ప్రస్తుతం టార్గెట్ చేసుకుంది. ప్రధానంగా ట్యూషన్ ఫీజులు, వైద్య ఖర్చులు, రాజకీయ పార్టీలకు విరాళాల పేరుతో నకిలీ పత్రాలను పన్ను అధికారులకు అందించి టాక్స్ రిబేట్స్, రీఫండ్స్ పొందుతున్న వ్యక్తులను అలాగే వారికి సహాయం చేస్తున్న సంస్థలను టార్గెట్ చేస్తూ దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దాడులను ఐటీ అధికారులు నిర్వహిస్తున్నారు.




అందుకే పన్ను చట్టంలోని సెక్షన్ 80 జీజీసీ కింద అందించే విరాళాల క్లెయిమ్స్ గురించి పన్ను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. పాత పన్ను విధానంలో లభించే మినహాయింపుల దుర్వినియోగాన్ని నిరోధించడానికే ప్రస్తుతం దాడుల లక్ష్యంగా తెలుస్తోంది. సరైన పత్రాలు లేకుండా ప్రయోజనాల మాటున పన్ను ఎగవేతలకు పాల్పడుతున్న వ్యక్తులను ఐటీ శాఖ ప్రస్తుతం టార్గెట్ చేసింది.

అయితే పన్ను రిటర్న్లు దాఖలు చేసే వ్యక్తులు తమ అనుమానాస్పద లేదా ప్రూఫ్ లేని చెల్లింపులు, డొనేషన్స్ వివరాలను వెంటనే తొలగించి నవీకరించిన రిటర్న్లు దాఖలు చేయాలని పన్ను శాఖ చెబుతోంది. ఇది వారిని జరిమానాల నుంచి రక్షిస్తుందని హెచ్చరించింది.

## హైదరాబాద్ బీరంగూడలోని క్లాత్ షోరూంలో తెగిపడ్డ లిఫ్ట్.. 11 మందికి తీవ్ర గాయాలు.




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ బీరంగూడ క్లాత్ షోరూంలో లిఫ్ట్ తెగిపడటంతో ప్రమాదం జరిగింది. సోమవారం (జులై 14) రామచంద్రపురం పరిధిలోని బీరంగూడ కమాన్ సమీపంలో ఓ బట్టల షో రూమ్ లో మూడవ అంతస్తులో లిఫ్ట్ తెగిపడింది. ఈ ప్రమాదంలో లిఫ్ట్ కింద పడ్డ 11 మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు

బీరంగూడలోని ప్రవంతి సిల్క్స్ షోరూంలో 14 మంది స్టిక్కరింగ్ చేస్తుండగా ఈ ఘటన జరిగింది. 14 మంది కార్మికులలో 11 మంది కి తీవ్ర గాయాలు అయ్యాయి. లిఫ్ట్ ఒక్కసారిగా వచ్చి పడటంతో కాళ్ళు, చేతులు విరిగి కార్మికులు గాయాల పాలయ్యారు. గాయపడ్డ కార్మికులను సమీప మెరీడియన్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. షోరూంలో 3వ అంతస్తులో స్టిక్కరింగ్ పనుల్లో ఉండగా లిఫ్ట్ తెగిపడిందని బాధితులు తెలిపారు. అకస్మాత్తుగా లిఫ్ట్ పడటంతో తప్పించుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

## భర్త వివాహేతర సంబంధం.. అత్తింటి వేధింపులతో డెంటిస్ట్ ఆత్మహత్య




**హైదరాబాద్ పెన్ పవర్:**హన్మకొండ జిల్లా హసన్‌పర్తిలో అత్తింటి వేధింపులు భరించలేక ఓ దంత వైద్యురాలు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం, ములుగు జిల్లా కమలాపూర్ మండలం మంగపేటకు చెందిన డాక్టర్ సృజన్‌తో వరంగల్‌కు చెందిన దంత వైద్యురాలు ప్రత్యూషకు ఎనిమిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొంతకాలం హైదరాబాద్‌లో నివాసం ఉన్న వీరు, గత ఏడాది హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడ్డారు.సృజన్‌కు హన్మకొండకు చెందిన ఒక యువతితో వివాహేతర సంబంధం ఏర్పడటంతో, తన కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రారంభించాడు. ప్రత్యూషను మానసికంగా, శారీరకంగా వేధించసాగాడు. అత్తామామలు కూడా కుమారుడికే మద్దతుగా నిలిచి కోడలు ప్రత్యూషను వేధించడం మొదలుపెట్టారు.

దీంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష ఆదివారం భర్త ఇంట్లో ఉండగానే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఇది గమనించిన భర్త, స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అయితే, ప్రత్యూష ఒంటిపై గాయాలు ఉండటంతో ఆమె తల్లిదండ్రులు హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ కుమార్తెను హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

# బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్‌లు.. డీజీసీఏ కీలక ఆదేశాలు

- ఇంధన సరఫరా నిలిచిపోవడం వల్లే అహ్మదాబాద్ విమాన ప్రమాదం!
- ప్రాథమిక నివేదికలో వెల్లడి!
- బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థలను తనిఖీ చేయాలన్న డీజీసీఏ
- ఈ నెల 21 లోగా స్విచ్ లాకింగ్ వ్యవస్థలను తనిఖీ చేయాలన్న డీజీసీఏ




**హైదరాబాద్ పెన్ పవర్:**బోయింగ్ విమానాల్లో ఇంధన స్విచ్‌ల అంశంపై డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడం వల్లే అహ్మదాబాద్ విమాన ప్రమాదం చోటు చేసుకున్నట్లు విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. దీంతో విమానాల్లో ఇంధన స్విచ్‌లపై చర్చ మొదలైంది.

ఈ క్రమంలో డీజీసీఏ కీలక ఆదేశాలు జారీ చేసింది. బోయింగ్ 787, 737 విమానాల్లో ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థలను తనిఖీ చేయాలని సూచించింది.అమెరికాకు చెందిన ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ జారీ చేసిన 'స్పెషల్ ఎయిర్‌వర్తినెస్ ఇన్ఫర్మేషన్' బులెటిన్స్ ప్రకారం, ప్రస్తుతం అనేక అంతర్జాతీయ, దేశీయ విమానయాన సంస్థలు వారి విమానాల్లో తనిఖీలు ప్రారంభించినట్లు తమ దృష్టికి వచ్చిందని ఈ నేపథ్యంలో బోయింగ్ విమానాల ఆపరేటర్లు ఈ నెల 21 లోగా ఇంధన స్విచ్ లాకింగ్ వ్యవస్థల తనిఖీలు పూర్తి చేయాలని డీజీసీఏ తన ఉత్తర్వులో పేర్కొంది. సంబంధిత నివేదికను డీజీసీఏకు సమర్పించాలని సూచించింది.

భారత్‌కు చెందిన ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ్ ఎయిర్, స్పైస్ జెట్ వంటి సంస్థలు ప్రస్తుతం బోయింగ్ 787, 737 రకం విమానాలను నడుపుతున్నాయి. మరోవైపు, ఇత్తెహాద్ ఎయిర్ వేస్‌తో పాటు దక్షిణ కొరియాకు చెందిన విమానయాన సంస్థలు ఇంధన స్విచ్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తమ పైలట్లకు ఇప్పటికే సూచనలు జారీ చేసినట్లు కథనాలు వచ్చాయి.

# బిగ్ బాస్ సీజన్ 9 కంటెస్టెంట్స్ లిస్ట్ లీక్? బుల్లితెర స్టార్లతో పాటు చిట్టి పికిల్స్ రమ్య ఎంట్రీ!




**హైదరాబాద్ పెన్ పవర్:**బుల్లితెర రియాలిటీ షో 'బిగ్ బాస్ సీజన్ 9' తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమౌతోంది. ఇప్పటికే దీనికి సంబందించిన ఏర్పాట్లు అన్నపూర్ణ స్టూడియాలో పూర్తి కావస్తున్నాయి. ఈసారి సెలబ్రిటీలతో పాటు సామాన్యులు కూడా బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెట్టబోతున్నారు. ఇప్పటికే లక్షల్లో ధరఖాస్తు వచ్చాయి . అటు బిగ్ బాస్ కంటెస్టెంట్స్‌ని ఫైనల్ చేసే పనిలో యాజమాన్యం ఉంది. మరోసారి అక్కినేని నాగార్జున హోస్ట్ ( %ూాఎఎఆఅవఅఆ చీఖ్రుఖతీయబఅఖ%) గా వ్యవహారించనున్న బిగ్ బాగ్ సీజన్ 9 షో .. ఈసారి మరింత డ్రామా, ఉత్కంఠం, ఎంటర్ టైన్మెంట్ తో ఉండబోతుందని ఇప్పటికే ప్రోమోస్ రిలీజ్ అయ్యాయి. ఈసారి హౌస్ లోకి వెళ్లేది ఎవరు అనే దానిపై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే కంటెస్టెంట్స్ పేర్లపై రకరకాల ఊహాగానాలు ఊపందుకున్నాయి.

**బిగ్ బాస్ కంటెస్టెంట్స్ లిస్ట్ ఇదేనా?**

అటు బిగ్ బాగ్ హౌస్ లోకి వెళ్లే వాళ్ల పేర్లు ఒక్కొక్కటి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ఈ సీజన్ 9 కోసం ఇప్పటికే బుల్లితెరతో వెండితెర నటీనటులు, సింగర్స్, యాంకర్స్ తో పాటు సోషల్ మీడియా ఇన్ఫ్యూలెన్సర్స్ ను కంటెస్టెంట్స్ గా ఎంపిక చేసినట్లు వారి పేర్లు వైరల్ అవుతున్నాయి. వారిలో ప్రధానంగా సీరియల్ నటులు సాయి కిరణ్, నటి రీతూ చౌదరి, జబర్దస్త్ షోలో మంచి కమెడియన్స్ గా గుర్తింపు తెచ్చుకున్న ఇమ్మాన్యుయేల్, వర్ష తోపాటు నటుడు పరమేశ్వర్ హివ్రాలే, తెలంగాణకు చెందిన జానపద నృత్య కారిణి నాగ దుర్గా గుత్తా, నేపథ్య గాయకుడు శ్రీతేజ కందర్ప పేర్లు వినిపిస్తున్నాయి.

**చిట్టి పికిల్స్ రమ్య రచ్చ చేస్తుందా?**

అంతే కాదు సోషల్ మీడియాలో బోల్డ్ ఎక్స్‌ప్రెషన్స్, నేచురల్ స్క్రీన్ ప్రెజెన్స్ కు పెట్టింది పేరుగా మారి.. చిట్టి పికిల్స్ తో గుర్తింపు తెచ్చుకున్న రమ్య మోక్ష పేరు కూడా వినిపిస్తోంది. ఈమెకు ఇన్ స్టాగ్రామ్ లో యూత్ ఫాలోయింగ్ మాములుగా లేదు. ఒక్క రీల్ పెట్టిందంటే చాలు లైకుల వర్షం కురిపిస్తారు అభిమానులు. ఇటీవల తన పికిల్స్ వ్యాపార వివాదంతో కూడా బాగా పాపులార్టీని సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ చిట్టి బిగ్ బాస్ హౌస్ లోకి అడుగుపెడితే రచ్చ రచ్చే అంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. అటు సామాన్యులకు కూడా ఈసారి చోటు ఉంటుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.

**సరికొత్త ఉత్సాహంగా..**

ఈ సారి తొమ్మిదో సీజన్‌తో సరికొత్త ఉత్సాహాన్ని నింపడానికి రెడీగా ఉంది. సీజన్ 3 నుంచి అక్కినేని నాగార్జున తనదైన చరిష్మా, తెలివితేటలు, అద్భుతమైన హోస్టింగ్‌తో షోను భారీ విజయంగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అదే సీజన్ 9 కూడా సరికొత్తగా ఉండబోతోంది. "ఈసారి చదరంగం కాదు, రణరంగమే" అంటూ నాగార్జున కొత్త సీజన్ ప్రోమోలో చెప్పిన డైలాగ్, ఈసారి పోటీ ఎంత హోరాహోరీగా ఉండబోతుందో తెలియజేస్తుంది. సెప్టెంబర్ 7, 2025న స్టార్ మాలో ' బిగ్ బాస్ తెలుగు 9 గ్రాండ్ ప్రీమియర్‌కు రంగం సిద్ధమౌతోంది.

# క్రెడిట్ కార్డుల నుంచి డబ్బులు కొట్టేస్తున్న కేటుగాళ్లు.. మీ కార్డులను ఎలా కాపాడుకోవాలో తెలుసుకోండి!

**హైదరాబాద్ పెన్ పవర్:** సైబర్ మోసగాళ్లు రోజుకో కొత్త కుంభకోణాలకు మార్గాలను వెతుక్కుంటున్నారు. డిజిటల్ పేమెంట్స్ యుగంలో చేతిలో డబ్బు ఉండటం కంటే బ్యాంకుల్లో, క్రెడిట్ కార్డుల్లో డబ్బు ఉంచుకోవటం మరింత ప్రమాదకరంగా మారిపోతోంది. బ్యాంకులు, ప్రభుత్వాలు ప్రజలను ఎంత అప్రమత్తం చేస్తున్నప్పటికీ కేటుగాళ్లు తాము అంతకు మించిన తెలివైనవాళ్లం అని ప్రూవ్ చేసుకుంటూనే ఉన్నారు.

తాజాగా దేశ ఆర్థిక రాజధాని నగరం ముంబైలో ఇలాంటి ఘటన ఒకటి చోటుచేసుకుంది. సైబర్ నేరగాళ్లు ఒక క్రెడిట్ కార్డ్ కస్టమర్ నుంచి ఏకంగా రూ.8 లక్షలు కాజేసిన వార్త అందరినీ షేక్ చేస్తోంది. మే 3 నుంచి 30 మధ్య కాలంలో సదరు వ్యక్తి క్రెడిట్ కార్డ్ ఖాతా నుంచి పలు దఫాలుగా ఈ మొత్తాన్ని తస్కరించినట్లు తేలింది. దీనిపై కేసు నమోదు చేసిన బంద్రా కుర్లా కాంప్లెక్స్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**మోసం జరిగింది ఇలానే..**

బ్యాంక్ క్రెడిట్ కార్డ్ టెలికాలింగ్ డిపార్ట్మెంట్ నుంచి ఫోన్ చేసినట్లు నేరగాళ్లు కస్టమర్ ను ముందుగా నమ్మించారు. కొత్త కార్డ్ ఇష్యూ కోసం ఫోన్ చేశామని.. మీ రక్షణ కోసమే కార్డు జారీ చేస్తున్నాం అంటూ నమ్మబలికి కస్టమర్ వద్ద ఉన్న కార్డు వివరాలను అడిగి




తెలుసుకున్నారు. ఈ వివరాలను ఉపయోగించి కొత్త కార్డు కోసం రిక్వెస్ట్ రైజ్ చేస్తున్నట్లు చెప్పారు. వివరాలు సేకరించిన తర్వాత నేరగాళ్లు క్రెడిట్ కార్డ్ నుంచి రూ.20వేల నుంచి రూ.లక్ష 40వేల వరకు డబ్బును పలు ట్రాన్సాక్షన్ల ద్వారా ఖర్చు చేశారని తేలింది.

**క్రెడిట్ కార్డ్ హోల్డర్లు నేరగాళ్ల బారినుంచి ఇలా రక్షణ పొందండి..**

రిజర్వు బ్యాంక్ ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించే క్రమంలో యూజర్లు తమ పర్సనల్ బ్యాంకింగ్, కార్డ్స్, యూపీఐ, సీవీవీ, ఓటీపీలు, పిన్ నంబర్లు, కనీసం ఫోన్ నంబర్లను కూడా షేర్ చేయొద్దని సూచిస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ బ్యాంకులు లేదా క్రెడిట్ కార్డ్ అందించిన సంస్థలు తమ కస్టమర్లను పైన పేర్కొన్న వివరాలను అడగవని గుర్తుంచుకోవాలని తమ ప్రకటనల్లో ఆర్బీఐ హెచ్చరిస్తూనే ఉంది.

కార్ హోల్డర్లు ఇలాంటి కాల్స్ అందుకుంటే వారు నిజమైన అధికారులా కాదా తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఏ చిన్న అనుమానం కలిగినా వెంటనే కాల్ కట్ చేసి ఆ నంబర్లను బ్లాక్ లిస్ట్ చేయాలి.

ఒకవేళ మీ డబ్బును వారు తస్కరిస్తే వెంటనే సైబర్ సెక్యూరిటీ అధికారులను 1930 నంబరు ద్వారా సంప్రదించి కంప్లయింట్ రైజ్ చేయాలి.

ఫోన్ చేసినప్పుడు వారు ఏ కారణాల చెబుతూ బ్యాంక్ ఖాతా వివరాలు, పాన్ వివరాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలు, యూజర్ నేమ్, పాస్ వర్డ్, డెబిట్ కార్డ్ నంబర్, క్రెడిట్ కార్డ్ నంబర్, ఓటీపీ, పిన్ నంబర్, యూపీఐ ఐడీ, సీవీవీ నంబర్, క్రెడిట్ కార్డ్ వివరాలు సహా మరే ఇతర వివరాలు అడిగినా చెప్పకూడదు.

వీటిపై వెంటనే యూజర్లు సైబర్ సెల్ పోలీసులను సంప్రదించటం లేదా sachet@rbi.org.inని సంప్రదించి కంప్లెయింట్ చేయటం ఉత్తమం.

ఇతరులు ఏవైనా డబ్బులు ఎరజూపి మీ ఖాతాలను సైబర్ నేరాలకు వాడుకోవాలనుకుంటే వెంటనే దానిని మీ బ్యాంకుతో పాటు పోలీసులకు తెలపటం మీకు చట్టబద్ధంగా రక్షణను కల్పించటమే కాకుండా అనవసరమైన కేసుల్లో ఇరుక్కోకుండా కాపాడుతుంది.

# హైదరాబాద్?లోని ఈ ఇంట్లో ఏడేళ్లుగా ఎవరూ లేరు.. ఇంట్లో చూస్తే అస్థి పంజరం కనిపించింది !

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్?లో ఒక ఇండిపెండెంట్ హౌస్ ఉందంటే.. ఇస్తే అద్దెకైనా ఇస్తారు లేదా అమ్మేస్తారు. ఆ ఇంటి ఓనర్ ఈ రెండూ చేయలేదు. ఒకటి కాదు, రెండు కాదు.. ఏడేళ్ల నుంచి ఆ ఇంటికి తాళం వేసే ఉంది. స్థానిక యువకులు క్రికెట్ ఆడుకుంటూ ఉన్న సమయంలో ఆ ఇంట్లోకి బంతి వెళ్లిందంటే మర్చిపోవాల్సిందే. ఎప్పుడూ.. ఎవరూ ఆ ఇంట్లోకి వెళ్లే ఆలోచన చేయలేదు. కానీ.. ఆ ఇల్లు ఎలా ఉందో చూడాలన్న అత్యుత్సాహం ఒక యువకుడు ఆ ఇంట్లోకి వెళ్లేలా చేసింది. ఆ ఇంటి వెనుక వైపు నుంచి, మేడపైకి ఎక్కి ఆ యువకుడు ఇంట్లోకి వెళ్లాడు. ఆ ఇంటి గార్డెన్?లో ఆ ఇంట్లోకి కొట్టిన బంతి ఒకటి కనిపించింది. ఆ బంతిని చూపించాడు.

ఇంట్లోకి వెళ్లి చూస్తే సామాన్లన్నీ దుమ్ముకొట్టుకుని కనిపించాయి. ఇల్లంతా బూజు పట్టి ఉంది. అయితే.. ఆ యువకుడు ఊహించని దృశ్యం ఒకటి ఆ ఇంట్లో కనిపించింది. ఒక మనిషి అస్థి పంజరం ఒకటి ఫ్రిజ్ ముందు కనిపించే సరికి ఆ యువకుడికి



దిమ్మ తిరిగిపోయింది. ఆ అస్థి పంజరాన్ని వీడియోలో హైలైట్ చేశాడు. ఇలా.. తనకు ఒక అస్థి పంజరం కనిపించిందని వీడియోలో చెప్పి ఆ ఇంటి నుంచి బయటికొచ్చేశాడు. ఈ వీడియోను సోషల్ మీడియాలో అప్?లోడ్ చేయడంతో ఈ విషయం పోలీసుల దృష్టికి వెళ్లింది.హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో ఇంట్లో మనిషి అస్థి పంజరం లభ్యమైన ఈ ఘటన స్థానికులను విస్మయానికి గురిచేసింది. ఏడు సంవత్సరాలుగా ఇంట్లో ఎవరూ లేరని.. ఇంటి ఓనర్ విదేశాలలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అస్థి పంజరం ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ చంద్రమోహన్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫోరెన్సిక్ టీం, క్లూస్ టీం స్పాట్?కు చేరుకుని ఆధారాలు సేకరించారు. ఆ చనిపోయిన వ్యక్తి పురుషుడో, స్త్రీనో తెలియాల్సి ఉంది. ఆత్మహత్య చేసుకుని

ప్రాణాలు తీసుకున్నారా (లేక) హత్య చేసి చంపేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఆ అస్థి పంజరం అమీర్ ఖాన్ అనే వ్యక్తిది అయి ఉండొచ్చని భావిస్తున్నారు. ఆస్తి, పెళ్లి విషయంలో తన అన్నదమ్ములతో అమీర్ ఖాన్?కు గొడవ జరిగింది.


హైదరాబాద్?లో కరోనా కేసులు పెరిగిన సమయంలో ఇంట్లో వాళ్లతో గొడవ పడి అమీర్ ఖాన్ కనిపించకుండా వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు అతనిని పెద్దగా సీరియస్?గా తీసుకోలేదు. అతను అదృశ్యమయ్యాడని పోలీసులకు కూడా ఫిర్యాదు చేయలేదు. ఏమైపోయాడో ఎవరికీ తెలియదు. ఈ అస్థి పంజరం అతనిదే అయి ఉండొచ్చని పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం ఒక అంచనాకొచ్చారు.

## UPI స్కానర్లు పెట్టిన వ్యాపారులకు GST నోటీసులు..

# క్యాష్ ఇవ్వాలంటూ కస్టమర్లపై ఒత్తిడి!

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో డిజిటల్ చెల్లింపులు కొత్త విప్లవాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ప్రజలు యూపీఐ పేమెంట్స్ సౌలభ్యానికి మారటంతో దానికి అనుగుణంగానే వ్యాపారులు కూడా డిజిటల్ చెల్లింపులను స్వీకరించటం ప్రారంభించారు. అయితే ఈ పరిస్థితులు చిన్న వ్యాపారులకు కొత్త కష్టాలను తెచ్చిపెడుతున్నాయి. దీంతో చాలా మంది వ్యాపారులు No UPI Only Cash అంటూ కస్టమర్లకు చెప్పేస్తున్నారు.

కర్ణాటకలోని జీఎస్టీ అధికారులు తాజాగా యూపీఐ చెల్లింపులకు సంబంధించిన డేటాను పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి తెప్పించుకుంది. ఇందులో UPI చెల్లింపుల ద్వారా వార్షిక టర్నోవర్ రూ.40 లక్షలకు పైగా ఉంటూ GST ఎగవేతకు పాల్పడుతున్న వ్యాపారులకు నోటీసులు జారీ చేయాలని కర్ణాటక వాణిజ్య పన్ను శాఖ తీసుకున్న నిర్ణయం చిన్న వ్యాపారులు, దుకాణదారులను ఆందోళనకు గురిచేస్తోంది. దీంతో చాలా మంది ముందుగానే అప్రమత్తం అయ్యి యూపీఐ చెల్లింపులను నిరాకరిస్తున్నారు. తమ వ్యాపార స్థలాల్లోని క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను కూడా వారు తొలగిస్తున్నారు. కస్టమర్లను క్యాష్ పేమెంట్స్ చేయాలంటూ ఒత్తిడి చేస్తున్నట్లు




వెల్లడైంది. 2021-22 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలానికి సంబంధించిన యూపీఐ బిజినెస్ ఖాతాలా ట్రాన్సాక్షన్స్ వివరాలను కర్ణాటక వాణిజ్య పన్నుల శాఖ యూపీఐ సర్వీస్ ప్రొవైడర్ల నుంచి సేకరించింది. ఇందులో యూపీఐ పేమెంట్స్ ద్వారా రూ.40 లక్షల కంటే ఎక్కువ వార్షిక వ్యాపారం చేసి దానిని నివేదించకుండా పన్ను ఎగవేసిన వ్యాపారులను టార్గెట్ చేయాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు 14వేల కేసులను అధికారులు గుర్తించారని కర్ణాటక వాణిజ్య పన్నుల కమిషనర్ విపుల్ బన్సాల్ చెప్పారు. ప్రస్తుతానికి వ్యాపారులకు నోటీసులు మాత్రమే పంపినట్లు ఆయన చెప్పారు.

యూపీఐ చెల్లింపులు ప్రాచుర్యం పొందాయని వీటిని కస్టమర్ల ప్రవర్తన ద్వారా నడుస్తోందన్నారు. నగదుకు బదులుగా చిన్న చెల్లింపులను ఇవి అనుకూలంగా రివార్డింగ్ గా మార్చాయన్నారు. కొందరు వ్యాపారులు క్యాష్ చెల్లింపులు డిమాండ్ చేస్తున్నప్పటికీ అది దీర్ఘకాలంలో కుదరదని చెప్పారు. కొందరు నిరాకరించినప్పటికీ మరికొందరు వ్యాపారులు యూపీఐ చెల్లింపులు అంగీకరిస్తారని బన్సాల్ చెప్పారు. తాము మాత్రం చట్ట ప్రకారమే ముందుకెళతామని చెప్పారు. కొందరు వ్యాపారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చూస్తున్నట్లు వెల్లడైంది. అయితే కొందరు సోషల్ మీడియా యూజర్లు మాత్రం ప్రభుత్వ చర్యలను అభినందిస్తున్నారు. యూపీఐ చెల్లింపులే ఏడాదికి రూ.40 లక్షలు దాటితే వ్యాపారులు చేపట్టిన క్యాష్ ట్రేడింగ్ కూడా కలిపితే అది మరింతగా పెరుగుతాయంటున్నారు. కొందరు వ్యాపారులు ఒకటి కంటే ఎక్కువ ఖాతాలతో వ్యాపార చెల్లింపులను నిర్వహిస్తూ వారి టర్నోవర్ తక్కువగా చూపాలని చూస్తున్నారని అన్నారు. ఒక యూజర్ తాను చాలా కాలం తర్వాత తొలిసారిగా ఏటీఎంకి వెళ్లి డబ్బు డ్రా చేశానని అన్నారు. మరొకరు తాను లాండ్రీకి ఇవ్వగా వ్యాపారి నగదు చెల్లింపు కావాలని యూపీఐ పేమెంట్స్ నిలిపివేసినట్లు చెప్పినట్లు వెల్లడించాడు. ఇకపై వ్యాపారులు పన్ను ఎగవేతలు కష్టమేనని ఇదంతా చూస్తుంటే తెలుస్తోంది. ఇప్పుడు కర్ణాటక దీనిని స్టార్ట్ చేసింది రానున్న కాలంలో ఇతర రాష్ట్రాల జీఎస్టీ అధికారులు కూడా ఇదే దారిలో నడిచే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

# కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు 25 లక్షలు..

# జారీ 5.61 లక్షలు.. ఎంక్వైరీ పేరుతో కొర్రీలు

- ప్రజాపాలన, గ్రామసభలు, ప్రజావాణి, మీసేవ ద్వారా దరఖాస్తులు
- ఎంక్వైరీ పేరుతో కొర్రీలు పెడుతున్న అధికారులు
- హైదరాబాద్‌లోని పలు చోట్ల క్షేత్ర స్థాయి విచారణకు రానీ టీమ్స్
- కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభించిన సీఎం




**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీని ప్రారంభించింది. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో అట్టహాసంగా ఈ కార్యక్రమం జరిగింది. పలు దఫాలుగా 25 లక్షల దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం ఇస్తున్నది కేవలం 5 లక్షల 61 వేల కార్డులే కావడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంతో పాటు గ్రామ సభలు, కలెక్టరేట్లు, ప్రజాభవన్?లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాలతో పాటు తాజాగా మీసేవ కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులు స్వీకరించింది. అన్ని మార్గాల ద్వారా 25 లక్షల దరఖాస్తులు వచ్చాయి.

అయితే అందులో చాలా మటుకు బుట్టదాఖలయ్యాయని తెలుస్తోంది. వివిధ కారణాలతో కొన్ని పెండింగ్?లో పెట్టారు. పట్టణాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని సమాచారం. అధికారులు ఫీల్డ్ ఎంక్వైరీకి వెళ్లకుండానే డోర్ లాక్ అని నాట్ అవైలబుల్ అని రాసి వాటిని పెండింగ్?లోకి నెట్టేసినట్టు సమాచారం. హైదరాబాద్ మహానగరంలోని మెజార్టీ ప్రాంతాల్లో అసలు విచారణకు అధికారులెవరూ రాలేదని తెలుస్తోంది. స్టాఫ్ సమస్య కారణంగా వాటి జోలికి వెళ్లడం లేదని ఓ అధికారి తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం పలు నిబంధనలు పెట్టింది. వాటిని చూపుతూ అనవసరంగా రిజెక్ట్ చేస్తున్నారనే ఆరోపణలున్నాయి.

### మార్పులు, చేర్పులు పెండింగ్

ప్రభుత్వం కొత్త కార్డుల జారీతో పాటు మార్పులు చేర్పులకు అవకాశం కల్పించింది. దీంతో చాలా మంది కొత్తగా పెళ్లయిన కోడళ్ల పేర్లు ఎంట్రీ చేయించేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంకా కొందరు తమ బిడ్డల పేర్లను ఎంట్రీ చేయించేందుకు అప్లయ్ చేశారు. వీటిలో ఎక్కువ భాగం పెడింగ్?లో ఉన్నాయి. అధికారులు ఫీల్డ్ విజిట్?కు రావడం లేదని, దీంతో తమ ఇద్దరు బిడ్డలకు సంబంధించిన మూడు నెలల రేషన్ కోల్పోయామని నిజామాబాద్?కు చెందిన కిషన్ ఆవేదన వ్యక్తం చేశారు.

### రెంటికీ చెడ్డ రేవడి

కార్డులలో యాడింగ్, డిలీట్?లోనూ అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుస్తోంది. కొత్తగా పెళ్లయిన వారి పేర్లను అత్తగారింటి రేషన్ కార్డుల్లో చేర్చుకునేందుకు సర్కారు అవకాశం కల్పించింది. తల్లి గారింటి కార్డులో పేరు తొలగించుకొని.. ఆ ఆధార్ నంబర్?తో అత్తగారింటి కార్డులో యాడింగ్ కు దరఖాస్తు చేసుకుంటున్న వారు అవస్థలు పడుతున్నారు. కొత్తవి యాడ్ కావడం లేదని యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన మహేశ్ చెప్పారు. తమ అత్తగారి ఊళ్లో మాత్రం డిలీట్ అయ్యిందని తెలిపారు. దీంతో ఆమె పేరు రెండింటిలో ఏ కార్డులోనూ లేకుండా పోయిందని చెప్పారు.

# విమానం, పైలెట్ల తప్పులేదు.. ఎయిరిండియా విమాన ప్రమాదంపై సీఈవో విల్సన్ సంచలన ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:**జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలిన సంఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ దుర్ఘటనలో ఒకరిని తప్పించి మిగిలిన ప్రయాణికులు, సిబ్బందితో పాటు, ఆసుపత్రి హాస్టల్‌లో ఉన్నవారితో కలిపి మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ఎయిరిండియా సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ తాజాగా స్పందిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**"విమానంలో ఎలాంటి లోపాలు లేవు"**

ఎయిరిండియా నిర్వహించిన ఓ సమావేశంలో విల్సన్ మాట్లాడుతూ ప్రమాదానికి గురైన బోయింగ్ విమానాన్ని ప్రమాదానికి ముందు పూర్తిగా తనిఖీలు చేసినట్టు స్పష్టం చేశారు. ఇంజిన్, ఫ్యూయల్ స్విచ్‌లలో ఎలాంటి లోపాలు లేవని, నిర్వహణా లోపాలు కనిపించలేదని ఆయన తెలిపారు. అంతేకాదు విమానంలో ఉపయోగించిన ఇంధన స్విచ్‌లను రెండు సార్లు మార్పు చేశామని, అమెరికాకు చెందిన పరిశీలనా సంస్థ కూడా ఈ స్విచ్‌లు సురక్షితమైనవేనని నిర్ధారించిందని పేర్కొన్నారు.

**ఇంధన స్విచ్‌ల ఆగిపోవడంపై ప్రాథమిక దర్యాప్తు**

ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే రెండు ఇంధన స్విచ్‌లు ఒకేసారి ఆగిపోయినట్టు తెలుస్తోంది. దీని వలన ఇంధన సరఫరా ఆగిపోయి విమానం కూలిపోవడానికి దారితీసినట్టు అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై లోతుగా దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు.

**పైలట్లపై వస్తున్న ఆరోపణలపై విమానయాన సంఘాల స్పందన**

ఈ ప్రమాదానికి పైలట్లలో ఒకరు ఆత్మహత్యకు పాల్పడినట్టుగా అంతర్జాతీయ మీడియాలో వస్తున్న కథనాలపై విమానయాన సంఘాలు, పైలట్ యూనియన్లు తీవ్రంగా స్పందించాయి. ఇండియన్ కమర్షియల్ పైలట్స్ అసోసియేషన్ (%×జూూ%) ఒక ప్రకటన విడుదల చేస్తూ, "దయచేసి మృతుల గౌరవాన్ని కాపాడండి. నిజమైన ఆధారాల కోసం వేచి చూడండి" అని విజ్ఞప్తి చేసింది. మృతులపై ఆరోపణలు చేయడం అనైతికమని, నిర్ధారణలు లేకుండా ఊహాగానాలు చేయడం బాధాకరమని పేర్కొన్నాయి.

**పౌర విమానయానశాఖ సూచన: ఊహాగానాలు వద్దు**

ప్రమాదంపై ఏఏఐబీ విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం బోయింగ్ 787 విమానంలో ఎటువంటి పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కనిపించలేదని, కుట్ర కోణం లేదని తేలింది. అయినప్పటికీ, తుది నివేదిక రాకముందే పైలట్లపై ఆరోపణలు చేయడం తగదని పౌర విమానయానశాఖ కూడా సూచించింది. ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (%ూూూూ%) కూడా దర్యాప్తులో భాగస్వామ్యం కావాలని కోరుతూ చట్టపరంగా అవకాశాలను పరిశీలిస్తోంది.

**ఎయిరిండియా తరపున రూ. కోటి పరిహారం**

ఈ విషాదకర ఘటనలో మృతుల కుటుంబాలను ఆదుకునే క్రమంలో ఎయిరిండియా ఒక్కో కుటుంబానికి రూ. కోటి పరిహారం ప్రకటించింది. ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికులు, సిబ్బంది, హాస్టల్‌లో మృతిచెందినవారిని సంస్థ ఘనంగా స్మరిస్తోంది.

**తుది నివేదిక కోసం వేచి చూడాలి**

ఈ నేపథ్యంలో సీఈవో క్యాంప్‌బెల్ విల్సన్ చేసిన ప్రకటన మరోసారి చర్చనీయాంశమైంది. తుది నివేదిక వెలువడే వరకు ఊహాగానాలకు తావు ఇవ్వకుండా అధికారిక సమాచారం కోసం వేచి చూడాలని ఆయన సూచించారు. ప్రయాణికుల భద్రతే తమకు మొదటి ప్రాధాన్యత

అని, విమానాల నిర్వహణ, తనిఖీల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని తెలిపారు.

ఈ ప్రమాదం విమానయాన రంగానికే గట్టి హెచ్చరికగా నిలుస్తోంది. తుది నివేదిక వెలువడే వరకూ నిజాలేవి? తప్పులేవి? అనేది నిర్ధారించలేం. కానీ మానవీయంగా మృతుల గౌరవాన్ని కాపాడుతూ, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది.

# వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒకటి మిస్సయింది: చిర్ల జగ్గిరెడ్డి

- ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి
- గతంలో కార్యకర్తలకు తగినంత గౌరవం లభించలేదని వెల్లడి
- ఆ లోటుపాట్లను చక్కదిద్దుకుంటామని స్పష్టీకరణ
- ప్రతి కార్యకర్తకు వైసీపీ నాయకత్వం బీమా సౌకర్యం కల్పిస్తోందని వివరణ




**హైదరాబాద్ పెన్ పవర్:**అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు గౌరవం మరియు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను గౌరవించడంలో కొన్ని లోటుపాట్లు జరిగాయని, అయితే ఈసారి వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కార్యకర్తను గౌరవించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, "అదేదో సినిమాలో క్యారెక్టర్ చెప్పినట్టు, గతంలో మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒకటి మిస్సయింది. అదేంటంటే... కార్యకర్తలను గౌరవించడం! అది మిస్సయింది. ఈసారి జగన్ గారిని మళ్లీ అధికారంలోకి తెచ్చిన తర్వాత, ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం ఇవ్వడమే కాకుండా, వారందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించేందుకు పార్టీ అధిష్ఠానం నిర్ణయించింది" అని వెల్లడించారు.

ఈ నిర్ణయం కార్యకర్తల బాగోగులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. జగన్ కూడా దీనిపై ఆలోచన చేశారని, గ్రామస్థాయిలో కమిటీల ఏర్పాటు పూర్తయిన వెంటనే ఈ బీమా సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని వెల్లడించారు. ఈ చర్య ద్వారా పార్టీ కార్యకర్తలకు ఆర్థిక భద్రతను అందించడంతో పాటు, వారి సేవలను గుర్తించి గౌరవించే లక్ష్యంతో వైసీపీ ముందుకు సాగుతోందని చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు.

# రష్యాలోని ఆ ప్రాంతంలో 10 లక్షల మంది భారతీయులకు ఉపాధి

- కార్మిక శక్తి కొరతను అధిగమించేందుకు భారత్ వైపు రష్యా దృష్టి
- ఉరల్ పర్వత సమీపంలోని యాకటెరిన్ బర్గ్ ప్రాంతంలో కార్మికుల కొరత
- యాకటెరిన్ బర్గ్‌లో కొత్త కాన్సులేట్ జనరల్ ప్రారంభించనున్న రష్యా




**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల మంది నైపుణ్యం కలిగిన భారతీయ కార్మికులకు రష్యా ఉపాధి కల్పించనున్నట్లు సమాచారం. తమ దేశంలోని పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికశక్తి కొరతను అధిగమించేందుకు రష్యా భారత్ వైపు దృష్టి సారిస్తోంది. రష్యాలో యాకటెరిన్‌బర్గ్ నగరంలో ఒక నూతన కాన్సులేట్ జనరల్ కార్యాలయం ప్రారంభం కానుంది. ఇది వలస కార్మికులకు సంబంధించిన అంశాలను పరిశీలించనుంది. ఈ మేరకు ఉరల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చీఫ్ అంద్రీ బెసెడిన్ మీడియాకు తెలియజేశారు. రష్యాలోని ఉరల్ పర్వతాలు సమీపంలో యాకటెరిన్‌బర్గ్ ప్రాంతం ఉంది. ఇది భారీ పరిశ్రమలకు కేంద్రం. అక్కడ మిలిటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ కూడా ఉంది. ఈ ప్రాంతంలోని పరిశ్రమలు ఉత్పత్తిని పెంచవలసిన అవసరం ఉందని అంద్రీ బెసెడిన్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారత్‌తో పాటు శ్రీలంక, ఉత్తర కొరియా నుంచి కార్మికులను రప్పించాలని రష్యా భావిస్తోంది. రష్యాలో కార్మికుల కొరత ఉన్నందున భారత్‌తో సహా ఇతర దేశాల వైపు చూస్తోంది.

## గోదావరి నీళ్లు ఇవ్వలేదు కానీ ముఖ్యమంత్రి వస్తే అడ్డుకుంటామని చెబుతున్నారు: రేవంత్ రెడ్డి




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రతిపక్ష నేతలు అధికారంలో ఉన్నప్పుడు గోదావరి నీళ్లు ఇవ్వలేదని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి వస్తే అడ్డుకుంటామని చెబుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం, గుర్తింపు, ఆకలితీర్చే ఆయుధమని అన్నారు.
పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తే రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం దండుగ కాదని, పండుగ అని చెప్పడానికి గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చినట్లు చెప్పారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. గతంలో మూడు రోజులు అధికారం ఇస్తే తుంగతుర్తికి జలాలు తీసుకువస్తామని చెప్పారని, కానీ పదేళ్లు అధికారంలో ఉండి దేవాదుల నుంచి నీళ్లు తేలేకపోయారని విమర్శించారు.

## భార్య ఫోన్ సీక్రెట్ రికార్డింగ్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:** భార్యాభర్తల మధ్య వివాహ బంధం ఎలా ఉందో భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్ లు స్పష్టం చేస్తాయని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పంజాబ్‌లోని బఠిండాకు చెందిన ఒక వ్యక్తి తన భార్య నుంచి విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి కేసుల్లో భాగస్వామి ఫోన్ రికార్డింగ్ లను సాక్ష్యంగా పరిగణించవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. వారి మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని ఆ రికార్డింగ్ లు స్పష్టం చేస్తాయని అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై అంతకుముందు పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. బఠిండాకు చెందిన ఒక వ్యక్తి తన భార్య తన పట్ల క్రూరంగా ప్రవర్తిస్తోందని ఆరోపిస్తూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. అందుకు సాక్ష్యంగా వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ రికార్డింగులను సమర్పించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ఫ్యామిలీ కోర్టు విడాకుల కేసు విచారణను ప్రారంభించింది. దీనిని ఆమె పంజాబ్ హర్యానా హైకోర్టులో సవాల్ చేసింది. తనకు తెలియకుండా, తన సమ్మతి లేకుండానే రికార్డింగ్ చేశాడని, వాటిని సాక్ష్యంగా పరిగణిస్తే తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లే అవుతుందని భార్య హైకోర్టుకు తెలిపింది. విచారణ అనంతరం హైకోర్టులో ఆమెకు ఊరట దక్కింది. ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టింది. దీంతో ఆ భర్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు. భార్యాభర్తల మధ్య సంభాషణకు సంబంధించిన రికార్డింగ్ లను సాక్ష్యాలుగా పరిగణిస్తే వైవాహిక బంధాలు ప్రమాదంలో పడతాయని కొందరు చెబుతున్నారని, కానీ భాగస్వాములు ఒకరిపై మరొకరు నిఘా పెట్టే పరిస్థితి వచ్చిందంటే వారి వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందో అర్థం చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పరస్పరం విశ్వాసం లేదని అర్థమవుతోందని, అలాంటి వాటిని సాక్ష్యాలుగా పరిగణించవచ్చునని తెలిపింది.

# గోవా గవర్నర్ పదవి దక్కడంపై అశోక్ గజపతిరాజు స్పందన



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు విజయనగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు కృతజ్ఞతలు తెలిపారు. అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ, "నా రాజకీయ జీవితంలో నేను ఎప్పుడూ అవకాశాల వెంట పరిగెత్తలేదు. పార్టీ నాయకత్వం, ప్రజలు నాకు ఏ బాధ్యత అప్పగించినా దానిని శ్రద్ధగా, నిబద్ధతతో నిర్వహించాను. గోవా గవర్నర్‌గా నియమితులవడం నాకు లభించిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ పదవిలో గోవా రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తాను" అని పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొన్నానని, అయినప్పటికీ ప్రజా సేవకే ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. "విజయనగరం రాజవంశం నుంచి వచ్చిన నేను, రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజల కోసం పనిచేయడమే నా లక్ష్యంగా పెట్టుకున్నాను. గోవా గవర్నర్‌గా కూడా ఆ లక్ష్యంతోనే ముందుకు సాగుతాను" అని అన్నారు. గతంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవాన్ని గుర్తు చేస్తూ, ఆ సమయంలో తాను చేపట్టిన పనులు దేశ విమానయాన రంగంలో ముఖ్యమైన మార్పులను తెచ్చాయని ఆయన తెలిపారు. "నా అనుభవాన్ని, నైపుణ్యాన్ని గోవా రాష్ట్ర ప్రజల కోసం ఉపయోగిస్తాను. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా, అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియమితులవడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గర్వకారణమని, ఆయన నాయకత్వంలో గోవా మరింత అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర నాయకులు ఆకాంక్షించారు.

# షేక్ హసీనాకు మరో షాక్.. కుమార్తెను సెలవుపై పంపిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

- ప్రపంచ ఆరోగ్య సంస్థలో విధులు నిర్వహిస్తున్న సైమా వాజెద్
- బంగ్లాదేశ్‌లో సైమా వాజెద్‌పై అవినీతి కేసులు నమోదు
- అధికార దుర్వినియోగం, మోసం, ఫోర్జరీ అభియోగాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థలో విధులు నిర్వహిస్తోన్న ఆమె కుమార్తె సైమా వాజెద్ ను సెలవుపై పంపించారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆమెపై అవినీతి కేసులు నమోదు చేసిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ కార్యాలయం ఢిల్లీలో ఉంది. సైమా స్థానంలో డాక్టర్ కేథరీనా బోహ్మే తాత్కాలిక బాధ్యతలు స్వీకరించారు.
సైమా వాజెద్ డబ్ల్యుహెచ్‌వో ఆగ్నేయాసియా రీజినల్ డైరెక్టర్‌గా ఉన్నారు. అయితే, మీడియా అడిగిన ఓ ప్రశ్నకు, ఆమె ప్రస్తుతం సెలవులో ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారులు సమాధానమిచ్చారు. బంగ్లాదేశ్‌లోని అవినీతి నిరోధక కమిషన్ షేక్ హసీనా కుమార్తెపై అధికార దుర్వినియోగం, మోసం, ఫోర్జరీ అభియోగాలను మోపింది.
షేక్ హసీనాను స్వదేశానికి రప్పించేందుకు బంగ్లాదేశ్ ప్రయత్నిస్తోంది. ఈ సమయంలో మాజీ ప్రధానికి ఇది మరో ఎదురుదెబ్బ. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ ప్రెస్ సెక్రటరీ షఫీఖుల్ అలామ్ తెలిపారు.